జూ పార్క్‌లో కట్టుదిట్టమైన భద్రతా

సీసీ కెమెరాల నిఘా

సందర్శకులకు సకల సౌకర్యాలతో ఫుడ్ కోర్టు

రాష్ట్రంలో 9 జూ పార్క్‌లలో మరిన్ని సౌకర్యాలు

అటవీ శాఖ మంత్రి జోగు రామన్న

జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 1 : నగరంలోని నెహ్రూ జులాజికల్ పార్క్‌తో సహ్ రాష్ట్రంలోని 9 జూ పార్క్‌లలో సందర్శకుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అటవీ శాఖ మంత్రి జోగు రామన్న అధికారులను ఆదేశించారు. బుధ వారం జరిగిన జూస్ అండ్ పార్క్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (జపాట్) పాలకవర్గ సమావేశంలో మంత్రి జోగు రామ న్న మాట్లాడుతూ జూ పార్క్‌లలో సందర్శకులకు మరిన్ని వసతులు కల్పించడమే కాకుండా జూ పార్క్‌లు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జూ పార్క్‌లలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. నెహ్రూ జూ పార్క్‌లో సీసీ కెమెరాల నిఘా నిరంతరం ఉండాలని ఆయన అన్నారు. నెహ్రూ జూ పార్క్‌లో సందర్శకుల కోసం అన్ని వసతులతో కూడిన ఫుడ్ కోర్టును సత్వరమే ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. వివిధ అంశాలపై సమీక్షా నిర్వహించారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, పీసీసీఎఫ్ ఝా, వైల్డ్ లైఫ్ హెడ్ మునీంద్ర, జపాట్ మెంబర్ సెక్రటరీ కుక్రేటీ, క్యూరేటర్ శివానీ డోంగ్రే, వరంగల్ సీఎఫ్ అక్బర్, తదితరులు పాల్గొన్నారు.